

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 17 జులై 2025 | పేజీలు 12





- విద్యా నిబంధనలకు తూట్లు
- రూ.500ల పుస్తకాలకు పదివేల రూపాయల వసూలు
- అడ్మిషన్, యూనిఫామ్, మెటీరియల్స్ పేరుతో అదనంగా పదివేల రూపాయల వసూళ్లు...
- ప్రైవేట్ మాఫియా మామూళ్ల మత్తులో విద్యాశాఖ

## ప్రైవేటు విద్యా

# మాఫియా!

### తుప్పు పట్టిన వాహనాలు, వృద్ధ డ్రైవర్లతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖలో అవినీతి ఏ విధంగా పెరిగిందో అదేవిధంగా ఈ విద్యా శాఖలోని కొంతమంది అవినీతి సిబ్బందిని అడ్డుపెట్టుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలలు మాఫియాగా ఏర్పడి విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి కోట్ల రూపాయలను అర్జిస్తున్నారు. ఒకప్పుడు బతకలేక బడిపంతులు అన్నారు ఇప్పుడు బతక నేర్చినవాడు బడి పంతులుగా తయారు కావడంతో ఎవరు పడితే వారు విద్యా నిబంధనలకు తూట్లు పొడిచి చదివినవాడైన చదవని వాడైనా ప్రైవేట్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని విద్యా వ్యాపారాన్ని చేస్తున్నాడు. జిల్లావ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలపై

మిగతా 2లో..



## పుష్ప పల్లకిపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి

కన్నుల విందుగా శ్రీవారి పూజా కార్యక్రమాలు

వివరాలు 8లో..












## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంగళం పంచాయతీకి చెందిన అణిగిరప్ప కుమారుడు కిరణ్(27) ఇంట్లో గొడవపడి మన స్థాపం చెంది ఆవులకు ఈగలకు వాడే మందును తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి

### – ఎస్ వసంత భాయ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్ట్ అధికారి ఎస్. వసంత బాయ్ మంగళవారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న పలు అంగన్ వాడి కేంద్రాలను అకశ్మాతుగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో మొత్తం 12 ప్రాజెక్టులు ఉన్నాయని, 12 ప్రాజెక్టులకు గాను 2492 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ వసంత బాయ్ తెలియజేశారు. ఇందులో 2131 మెయిన్ అంగన్వాడి సెంటర్లు, మిగిలిన 361 మినీ అంగన్వాడి సెంటర్స్ గాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉన్న 43 మండలాలకు సూపర్వైజింగ్ మానిటరింగ్ లో భాగంగా సిడిపిఓ లు అందుబాటులో ఉన్నారని, ప్రధానంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా పోషక ఆహారంపై దృష్టి పెడుతున్నామని, ఐసిడిఎస్ పథకంలో అందరూ అంగన్వాడీ కార్యకర్తలు సక్రమంగా సమయపాలన పాటిస్తూ అంగన్వాడి కేంద్రాల నిర్వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు, సమర్ధవంతమైన పోషకాహారం ఇవ్వడం జరుగుతుంది అని ప్రతి ఒక్క గర్భవతి, బాలింత అంగన్వాడీ కేంద్రాల నుంచి లబ్ధి పొందే అవకాశం ఉంది కాబట్టి సకాలంలో నమోదు చేసుకుని సమయపాలన పాటిస్తే ఆరోగ్యకరమైన జననాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట ప్రాజెక్ట్ అధికారి జ్యోతి కిరణ్, నోడల్ ఆఫీసర్ వాసంతి, సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.




## కేసీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ఎంఎఫ్‌సి జూనియర్ వొకేషనల్ కళాశాలలో కేసిమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలోని యువతి యువకులకు ఆరోగ్యం మీద అవగాహన, పోష్టిక ఆహారం గురించి మరియు స్త్రీలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ శిల్పా వివరించారు. డాక్టర్ కొండా రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుకు పంపిణీ చేశారు,. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మరియు లయన్స్ క్లబ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఫస్ట్ ఏడీజే ఏపీపీ చంద్రశేఖర్‌ని సత్కరించిన శంకర్ యాదవ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా కోర్టుల సము దాయ భవనంలో ఉన్న మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా మద్దిపట్లపల్లి చంద్రశేఖర్ నాయు డిని నియమిస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈయన గతంలో జీపీ (గవర్న మెంట్ ప్లీడర్)గా పనిచేశారు. అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శంకర యాదవ్ ఆయనకు బొకే ఇచ్చి సాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఇంకా మంచి పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలోధనుంజయులు, వాసు, సురేష్, అనిల్ మరియు ఆయనకు పలువురు న్యాయవాదుల శుభాకాంక్షలు తెలిపారు.



## రేపటి నుండి చాముండేశ్వరి జయంతి ఉత్సవాలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని తూర్పు మొగసాల వద్ద వెలసిన శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 17 నుంచి జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు బుధవారం అమ్మవారి ఆలయంలో జెట్టికులస్థులు తెలిపారు. వారు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలు 17నుండి మొదలై అమ్మవారికి రోజుకొక అలంకరణతో 25వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ అమ్మవారి ఊరేగింపు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని పూజ కార్యక్రమంలో భక్తదులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## వృద్దురాలి మెడలో చైన్ లాకెళ్లిన దుండగులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు వృద్దురాలి మెడలో చైన్ లాక్కుని పారిపోయిన సంఘటన బుధవారం పట్టణంలో చోటు చేసుకుంది వివరాలు లోకి వెళ్తే పుంగనూరులోని కట్టకింద పాళెంకు చెందిన భాగ్య లక్ష్మి (70) ఉదయం ఇంటి వద్ద నిలబడి ఉండగా పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో ఉన్న 24 గ్రాముల బంగారు చైన్ లాక్కుని పారిపోయారు ఈ ఘటనలో ఆమె కింద పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి గమనించిన స్థానికులు పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి తరలించారుపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దీర్గ కాలిక కేసులకు రాజీ మార్గమే రాజ మార్గం




**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** కోర్టు లో ఉన్న కేసులు కు సుల భతరంగా పుర స్కారం చేసు కునేందుకు రాజీ మార్గ వేం. రాజ మార్గం అనే నినాదంతో సూళ్లూరుపేట మేజిస్ట్రేట్ కోర్టు వారి లీగల్ సెల్ ఆద్వర్యంలో బుధవారం పట్టణంలో 1 కే వాక్‌తో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో ప్రిన్స్ ఫుల్ జూనియర్ సివిల్ జడ్జ్ సంయుకత్తా,పాల్గొన్నారు, మార్కెట్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు రాజీమార్గమే రాజ మార్గము అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు, ఈ ర్యాలీ లో సి ఐ మురళీకృష్ణ , యస్.ఐ. బ్రహ్మ నాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, లాయర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల లోయలో దూకిన భక్తుడు





**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల మొదటి ఘాట్ రోడ్లో మోకాల పర్వతం సమీపంలోని అవచర కొనలో గుర్తుతెలియని భక్తుడు దూకాడు. వ్యక్తి లోయలోకి దూకటాన్ని గమనించిన భక్తులు అధికారులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే తిరుమల రెస్క్యూటీమ్, ఫైర్ సిబ్బంది ఆ వ్యక్తిని కాపాడటానికి ప్రయత్నం చేశారు. లోయ చాలా లోతు ఉండటంతో రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు తెగించి మరి ఆ వ్యక్తిని బయటకు తీసుకొచ్చారు. పెద్ద తాళ్లు సహాయంతో లోయిలోకి వెళ్లిన సిబ్బంది ఆ తర్వాత నిచ్చెన వేసి లోయలోకి దిగారు. కొద్దిగా దూరం వెళ్లిన తర్వాత దూకిన వ్యక్తి ఆచూకీ తెలిసింది. ఆ వ్యక్తి నడవలేని స్థితిలో ఉండడంతో అతనికి తాళ్లు కట్టి నిచ్చెన ద్వారా లోయ నుంచి బయటకు తీసుకొచ్చారు. అతన్ని తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించి అతని వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిరుమల టూ టౌన్ పోలీసులు వివరాలు అడగగా అతని పేరు రాముడు అని ఆళ్లగడ్డ అని చెప్పాడు. చికిత్స తర్వాత విచారణ పూర్తి చేసి వివరాలు వెల్లడిస్తామని తిరుమల పోలీసులు తెలిపారు.

## బి.జే.పి. సూళ్లూరుపేట పట్టణ కమిటీ ఏకగ్రీవం



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బి.జె.పి. కార్యాలయం లో సంఘటన పర్వంలో భాగంగా మండల కమిటీ ఇంచార్జ్, రాష్ట్ర స్టేషల్ ఇన్విటేర్ దువ్వూరు గిరధర్ రెడ్డి పర్వేక్షణలో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నో కోవడం జరిగింది. సూళ్లూరుపేట పట్టణ ఉపాధ్యక్షులుగా ఇంగిలాల సాగర్, కె. ప్రధాన కార్యదర్శి గా పాకం శివ, ట్రజర ర్ దుర్గి రమేష్, కార్యదర్శులు. జీ. ముని శేఖర్, జి. మునిరత్నం, హై మా వతీ, కార్యవర్గ సభ్యులు వినోద్ కుమార్ రెడ్డి, వెంకటేశు, సుబ్బారావు, అభిషేక్ జైన్, నిర్మలాకుమారి, తుర్లపాటి శ్రీనివాసులు, సృ జన్ రావు, ఎన్నో కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి. సీనీయ ర్ నాయుకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



## యూరియాను ఆర్‌బికేల ద్వారానే అందించాలి



**పలమనేరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ రైతులకు యూరియాను అందుబాటులో రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించా లని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయము నందు సరస్వతి అధ్యక్షత న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి మునిరత్నం మాట్లాడుతూ... గత ప్రభు త్వంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వివిధ రకాలైన రసాయన ఎరువులు,క్రిమి సంహారక మందులు అందించే వారిని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించకుండా గ్రోమోర్ ద్వారా అందించడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. యువజన జిల్లా నాయకులు సోమరాజు, కవీశ్వర్, డివిజన్ కార్యదర్శి మణి, ప్రచార కార్యదర్శి నారాయణ శెట్టి, గౌరవ సలహాదారు పార్థసారథి మాట్లాడు తూ గ్రోమోర్ కు వచ్చే అరకొరా ఎరువులు కొంతమంది రైతులకే సరిపోతున్నాయని చాలామంది రైతులకు అందక పడి కాపులు కాయాల్సిన పరిస్థితి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాలు సక్రంగా లేకపోవడంతో వ్యవసాయ బోర్లలో వచ్చే తక్కువ నీటికి రెండు ఎకరాలు పంట వేసే రైతు ఒక ఎకరా పంట పండిస్తున్నారని పేర్కొన్నారు. వాటికి కూడా ఎరువులు దుకాణాల్లో లేకపోవడంతో పంట దిగుబడి రాక రైతు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతు భరోసా కేంద్రాలకు యూరియాతోపాటు, క్రిమిసంహారక మందులు సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూర,శ్రీనివాసులు, వినోద్ కుమార్, అమ్మానుల్లా, సర్దార్, ఆనంద్, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


## తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

**- జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని ఇందుకోసం బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల జాబితా రూపకల్పన, మార్పులు చేర్పులపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్ చెప్పారు. బుధవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో జరుగుతున్న చిత్తూరు నియోజకవర్గ బీఎల్వోల శిక్షణ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్వోల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఒక కుటుంబంలోని వారంతా ఒకే చోట ఉండేలా చూడాలన్నారు. సర్వే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓటర్ల జాబితాలో చిరునామా, ఇతర వివరాల మార్పులు చేర్పులకు సంబంధించి నిబంధనాలను కచ్చితంగా పాటించాలని, క్షేత్రస్థాయి పరిశీలన, తగిన ధృవీకరణ పత్రాలను జత చేయాలన్నారు. సర్వేలో పారదర్శకంగా వ్యవహరించాలని, పొరబాట్లు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఏఎస్వో సౌందర్ రాజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో, ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, రూరల్, అర్బన్ తాహసీల్దార్లు కులశేఖర్, జయప్రకాష్, ఎలక్షన్ డీటీ హిమగిరి, బీఎల్వోలు పాల్గొన్నారు.

## ఏంబీఏ ఫలితాలను వెంటనే విడుదల చేయాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఎంబీఏ ఒకటవ, మూడవ సెమిస్టర్ పరీక్షలు జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఫలితాలను విడుదల చేయకపోవడం దారుణమని జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు భార్గవ్ సాయి ఆవేధన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వీసీ అప్పారావును కలసి వితని పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్సిటీలో విద్యార్థుల పరిస్థితి దారుణంగా ఉందని, పరీక్షా ఫలితాలు సకాలంలో విడుదల చేయకుండా అధికారులు నిర్లక్ష్య దోరణితో వ్యవహరించడం సమంజసం కాదని మండిపడ్డారు. అలాగే నాలుగవ సెమిస్టర్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు హాల్ టికెట్లు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు అబ్బాస్, రామోజీ, పృద్వి, జగదీష్, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ భాస్కరరావుకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ భాస్కరరావుకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు లభించింది. ఈనెల 14న ఢిల్లీలో జరిగిన శల్యఖాన్ జాతీయ సమావేశంలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జావేద్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును భాస్కరరావు అందుకున్నారు. డాక్టర్ భాస్కరరావు గత 35 సంవత్సరాలుగా ఆర్మ మొలలు, ఫిస్టులాలు క్షేమసూత్ర విధానం ద్వారా దాదాపు 15 వేలకు పైగా శస్త్ర చికిత్సలు అందించారు. అంతేకాకుండా ఆయన ఆంగ్లంలో రాసిన ఆయుర్వేదంపై ఐదు పుస్తకాలు ప్రజా బహుల్యం పొందాయి. వెయ్యికి పైగా జాతీయ అంతర్జాతీయ ఆయుర్వేద సమ్మేళనాలలో పాల్గొని ఆయుర్వేదంపై ప్రసంగించి పరిశోధన పత్రాలను సమర్పించారు. ఆయన ప్రతిబిను గుర్తించిన కేంద్ర ఆయుష్ శాఖ ఆయనకు ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును ప్రధానం చేసింది. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, ప్రముఖులు వారి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## వైకల్యాలను నయం చేయడానికె ఫిజియోథెరపీ



**సత్యవేడు, మేజర్ న్యూస్:** వైకల్యాలను నయం చేయడానికె ఫిజియోథెరపీ చికిత్స అని తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సురేఖ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఫిజియోథెరపీ చికిత్స పరికరాల వినియోగంపై ఆమె నర్సులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టు సురేఖ మాట్లాడుతూ ఫిజియోథెరపీ శిక్షణ భౌతిక చికిత్స అన్నారు.కదలలేని స్థితిలో ఉన్న అవయవాల కదలికలను మెరుగుపరచడానికి ఇది ఒక వైద్య విధానం అన్నారు. ఫిజియోథెరపీ చికిత్స వల్ల శారీరక పనితీరును పెంచవచ్చునన్నారు.ఇందులో ప్రధానంగా శరీర నిర్మాణ శాస్త్రం,శరీరధర్మ శాస్త్రం అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ,ఏంపేడు, కోవనూరు వరదయ్యపాలెం, దాసుకుప్పం, పిచ్చాటూరు, చిన్నపాండూరు తదితర ఆరోగ్య కేంద్రాలకు ఫిజియోథెరపీ పరికరాలను పంపిణీ చేసినట్టు వివరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. రెండో రోజు శిక్షణలో ఏడుగురు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

### రాచపూటి రమేష్ సాహిత్యం పుస్తకావిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఓఆర్ఐ విభాగంలో పీహెచ్‌ఏ పూర్తి చేసి తిరు పతి నిఘా విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ సింగమాల చంద్రయ్య రచించిన రాచపూటి రమేష్ సాహిత్యం- పరిశీలన అనే పుస్తకాన్ని బుధవారం వర్సిటీలో వీసీ అప్పారావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వృత్తిని దైవంగా భావించి జీవనం సాగిస్తున్న మానవుని జీవితాలు ఇప్పటికీ పెద్దగా మారలేదని, వారి బతుకులను వర్ణిస్తూ ఎన్నో కవితలు, నవలలు వచ్చాయన్నారు. జౌళి శాఖలో అధికారిగా పనిచేసే రాచపూటి రమేష్ చేనేత వృత్తికారుల జీవితాన్ని వివరిస్తూ రాసిన కథలపై పరిశోధన చేసిన డాక్టర్ చంద్రయ్య ఆ గ్రంథాన్ని పుస్తకం రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథకర్తతో పాటు ఓఆర్ ఐ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పుష్పలత, అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ నారాయణ గౌడ్, నిఘా విభాగం అధికారి వెంకటేశ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధిలో ఉత్తేజం నింపిన నాయకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే పాశం



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తొలి ఏడాదిలో ప్రజలకు అందించిన సుపరిపాలనపై ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ బుధవారం చిట్టమూరు మండలంలోని చిల్లమూరు,మొలకలపూడి పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో పర్యటించి, వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజా పాలన ప్రారంభమై ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు పడిందన్నారు. అభివృద్ధిలో నిస్తేజాన్నిచూసిన పేదలకు ఉత్తేజం నింపి ప్రజా పాలన కొనసాగిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం మొదలై ఏడాదైందన్న ఎమ్మెల్యే ఇచ్చిన ప్రతి హామీని ఒక పద్ధతి ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని ప్రాంతాలను అభివృద్ధి బాట పట్టిస్తున్న ఘనత తెలుగు దేశం పార్టీదేనన్నారు. ప్రాధాన్యత క్రమంలో మండలంలోని ప్రతి పంచాయితీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,గత ప్రభుత్వం ఐదేళ్లలో చెయ్యలేని పనులను ఏడాదిలోనే పూర్తిచేశామన్నారు. రెండు పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి,అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, సీనియర్ నాయకులు శివ కోటారెడ్డి, దువ్వూరు మస్తాన్ రెడ్డి,మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,గుండుబోయిన కస్తూరయ్య,రామిశెట్టి హరినాథ్, వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి,కామిరెడ్డి సునీల్ రెడ్డి,బసివిరెడ్డి కృష్ణారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రషీద్,మండల బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డగ వెంకట రమణయ్య,కాపులూరు చెంచురామయ్య ఆచారి,అరిగెల వామనరావు,బసవనూరు వెంకటేశ్వర్లు, మండల యువత అధ్యక్షులు దువ్వూరు సాయి మౌళి రెడ్డి, రామిశెట్టి పవన్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అందరి సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం : విప్ థామస్



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం జరిగింది. కార్వేటి నగరం మండలం ఆలత్తూరు పంచాయతీ టీటీ కండ్రిగ దళితవాడలో ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలు గ్రామస్తులకు వచ్చాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్రెడ్డి, ఎమ్మెల్యే అన్న రాజా, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు శోభన్ బాబు, బిజెపి నాయకులు రాజశేఖర్, నాయకులు మాజీ ఎంపీపీ ఇందిరా, వేలయుధం, తంబయ్య, మోహన్, తంగవేలు, హేమంత్ రెడ్డి, నేత ఈశ్వర్, రాజా జగన్నాథం సోము, ప్రసాద్, కుమార్, అమ్ములు, జగన్నాథం, వెంకట ముని నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు. సీఐ హనుమంతప్ప, ఏ ఎస్ ఐ మని కృష్ణ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పోలింగ్ బూత్ ఇంచార్జిలు



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పురోగమిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ బూత్ ఇంచార్జిలు తమ విధుల్లో నిమగ్నమయ్యారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించడంలో బిజీగా గడుపుతున్నారు. ప్రతి బూత్ కు నియమితులైన ఇంచార్జిలు పంపిణీ చేయాల్సిన కరపత్రాలు, ప్రజల నుండి సేకరించాల్సిన సమస్యలు, అభిప్రాయాలు, మరియు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించేందుకు పని చేస్తున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ,సంక్షేమము అభివృద్ధి తదితర అంశాల్లో వారి అభిప్రాయాలను నమోదు చేస్తున్నారు. ఇది సంపూర్ణ ప్రజల పాలనకు తొలి అడుగు అవుతుంది అనే నమ్మకం వ్యక్తమవుతోంది. స్థానిక ప్రజలు కూడా తలపెట్టిన ప్రయత్నాన్ని ప్రశంసిస్తున్నారు. ఈ విధంగా ఇంటింటికీ వచ్చిన వారు,మంచి అవగాహన కల్పిస్తున్నారు," అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమం సూపరిపాలన లక్ష్యాలు సాధించడంలో కీలకంగా నిలవనుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

## గూడూరు స్టేషన్‌లో వందేభారత్ రైళ్లు ఆపాలి : ఎమ్మెలల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** వందే భారత్ ట్రైన్ గూడూరు స్టేషన్ నందు నిలుపుదల చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా నడుపుతున్న వందే భారత్ ట్రైన్ చాలా త్వరగా ప్రజలను చేరువైందని పేర్కొన్నారు. గూడూరు జంక్షన్ కావడంతో ఇక్కడ నుంచి దేశంలోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికులు వెళుతుంటారన్నారు. దీనికతోడు ఇటు తిరుపతి పుణ్యక్షేత్రంకు వెళ్లే భక్తులకు వందేభారత్ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇటు చెన్నై అటు తిరుపతి బెంగళూరు విజయవాడ, హైదరాబాద్‌లకు గూడూరు నుంచి పెద్ద సంఖ్యలో వెళుతుంటారని పేర్కొన్నారు. వందేభారత్ రైలుకు గూడూరులో నిలుపుదల సౌకర్యం కల్పిస్తే ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. దీనివలన ఉద్యోగస్థులు సకాలంలో వారి కార్యాలయాలకు హాజరు అవుతారన్నారు. గూడూరు నుండి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు సౌలభ్యం ఉటంఉదని పేర్కొన్నారు. ఏదైనా ఎమర్జెన్సీ కింద హాస్పిటల్స్ కు వెళ్లాలంటే మిగతా ట్రైన్ లలో ఇబ్బందిగాను మరియు సకాలంలో చేరుకోలేక పోతున్నారు. గూడూరు మీదుగా రాకపోకలు సాగించే వందే భారత్ రైళ్ల గూడూరు జంక్షన్ నందు నిలుపుదల చేయాలనీ పై అధికారులకు కోరారు. ఈ విషయమై త్వరలో స్పందించి నిర్ణయం తీసుకుంటామని రైల్వే అధికారులు తెలిపారన్నారు.

## ప్రధాని ఆవాస్ యోజన గ్రామీణ ఇళ్ల పరిశీలన



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ ధనమల్లి గ్రామంలో నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లను బుధవారం తిరుపతి జిల్లా డిస్టిక్ హౌసింగ్ హెడ్ పి.దయాకర్ పరిశీలించారు, అనంతరం హౌసింగ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ మీకు ఫస్ట్ ఫేస్ లో మీ ఖాతాలోకి డబ్బులు వచ్చాయా అంటూ అడగగా వచ్చాయని లబ్ధిదారులు తెలియజేశారు,మిగతా రావలసిన బిల్లులు కూడా త్వరలోనే వస్తాయని వాటికి సంబంధించిన డాక్యుమెంట్ లన్నీ మా హౌసింగ్ వాళ్లు జిల్లాకి పంపడం జరిగింది, త్వరలోనే మిగిలిన అమౌంట్ మొత్తం మీకు జమవుతుందని తెలిపారు, వీరితోపాటు గూడూరుకు చెందిన హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ,శ్రీనివాసరావు మండల ఇన్చార్జి ఏఈ కిలివేటి మోహన్ ఉన్నారు.

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం ముసలి పేడు పంచాయతీ బత్తినయ్య ఎస్టీ కాలనీలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పథకాలు అందరికీ వస్తున్నాయా లేదా అని తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు, ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా మాఫియా

(మొదటిపేజీ తరువాయి)




నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో అన్ని నిబంధనలు పరిశీలించి అనుమతులు ఇవ్వవలసిన జిల్లా విద్యాశాఖ అవేవీ పట్టించుకోకుండా ఎడాపెడా ఏమీ ఆలోచించకుండా కేవలం కాగితాల్లోనే రికార్డులను చూసి లైసెన్సులు మంజూరు చేస్తుండడంతో ఈ ప్రైవేటు విద్యా మాఫియా జిల్లాలో హల్చల్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఒక్కరికి విద్యను అందించి రాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్గా చేయాలని ఎక్కడ గాని విద్యార్థులకు ప్రైవేటు, ప్రభుత్వం అని తేడా లేకుండా విద్యాభివృద్ధి కోసం చేస్తున్న ప్రతి సంక్షేమాన్నివిద్యార్థులకు అందిస్తోంది. అయితే నిబంధనల మేరకు ప్రతి పాఠశాలలో అనగా ప్రైవేటు పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అదేవిధంగా వారికి సంబంధించి తరగతుల వారీగా ఎంత ఫీజులను వసూలు చేస్తున్నారు వాటితోపాటు పుస్తకాల ఫీజులు తదితరవాటిని సంబంధిత ప్రైవేట్ పాఠశాలలో సిటిజంట్ చార్ట్ ద్వారా తెలియజేయవలసి ఉంటుంది. అలా ఎక్కడ గాని ప్రైవేట్ పాఠశాలలో లేకపోవడంతో వీటిపై జిల్లా విద్యాశాఖ నిమ్మకు నీరు తినట్లు ఉండడంతో ఈ ప్రైవేటు విద్య సంస్థలు విచ్చలవిడిగా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు లక్షల్లో ఫీజులను వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. కేవలం నర్సరీకి కూడా 25 వేల రూపాయలను ఫీజు రూపంలో వసూలు చేస్తున్నారు. అదేవిధంగా వారికి పుస్తకాల రూపంలో యూనిఫామ్ రూపంలో మెటీరియల్స్ రూపంలో అదనంగా రూ.20వేలను వసూలు చేస్తున్నారు. ఇది కేవలం నర్సరీ విద్యార్థులకు మాత్రమే నిబంధనల మేరకైతే ప్రైవేటుపాఠశాలల్లో నర్సరీ విద్యను అందించేందుకు అనుమతులు ఉండవు కేవలం ఎల్కేజీ నుండో లేదా యూకేజీ నుండి పిల్లలు చేర్చుకోవాలని తప్ప ప్లే క్లాసులు, నర్సరీ పిల్లలకు అంటే బుడిబుడి అడుగులు వేస్తూ ముచ్చటగా మాట్లాడుతున్న రెండున్నర సంవత్సరాల పిల్లలను సైతం పాఠశాలలో చేర్పించుకొని విద్యమాఫియా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పరంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాల అనుమతులు ఇవ్వడానికి షరతులు కోకొల్లులుగా ఉన్న అందులోని ఆ షరతులను పరిశీలించి పూర్తి అనుమతులు ఇవ్వాల్సిన జిల్లావిద్యాశాఖ ఈ శాఖలో కొంతమంది అవినీతి సామ్రాట్ల చేతివాటం కారణంగా ఆ షరతులు పరిశీలించకుండా ఇష్టానుసారం ఇవ్వడంతో పాటు ఆ ప్రైవేట్ విద్యాసంస్థల మాఫియా నుండి కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వపరంగా ఏ పాఠశాలలైన ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిన మేరకే వారి పాఠశాల బోర్డులను ఏర్పాటు చేసుకోవలసి ఉండగా అధికశాతం ప్రైవేట్ పాఠశాలలు వారి వారి ఇష్టానుసారం అనుమతులు ఇచ్చిన మేరకు కాకుండా ఆ పేర్లకు తోకలను తగిలించి నేషనల్, ఇంటర్నేషనల్, టెండర్ స్మైల్ అనేటటువంటి సొంతపేర్లను కలిపి విద్యను బోధిస్తున్నారు. ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా ఈ యొక్క ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు అనేది అక్షర సత్యం. జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాల మొత్తం 432 ఉండగా అందులో ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన ప్రైమరీ పాఠశాలలు 166 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 70 అలాగే ఉన్నత పాఠశాలలో 178 వీటితోపాటు హెచ్ ఎస్ ఎస్ పాఠశాలలు 8 ఉండగా వీటన్నిటిలో కలిపి సుమారు లక్ష మంది వరకు విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో విద్యనుఅభ్యసిస్తున్నారు. విద్య మాఫియా ఏర్పడి ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజుల పరంగా చూసుకుంటే కనీసం ఒక్కొక్కరికి రూ.20వేలు లెక్కల ప్రకారం చూస్తే లక్ష మంది విద్యార్థులకు వందల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఒక్క చిత్తూరు జిల్లాలోనే విద్య మాఫియా వసూలు చేస్తుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రైవేటు విద్యా సంస్థల ద్వారా లక్షల కోట్ల రూపాయలను ప్రతి ఏడాది ప్రైవేటు విద్య ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అప్పనంగా దండుకుంటున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో పుట్టగొడుగుల్లా వెలిసిన కొన్ని ప్రైవేటు పాఠ శాలలో కనీసం విద్యార్థులకు అత్యంత అవసరకరమైన మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేకపోవడం మరిశోచనీయం. నిబంధనల మేరకు ప్రతి తరగతికి 20 నుండి 25 మంది విద్యార్థులు ఉండవలసి ఉండగా చిత్తూరు నగరంలోని అధికశాతం ప్రైవేట్ పాఠశాలల్లో 30 నుండి 40మంది వరకు ఒకే సెక్షన్లో విద్యార్థులను కూర్చోబెడుతున్నారంటే వెలుతురులేమి, శబ్ద కాలుష్యం ఉండే ప్రాంతాలలో కూడా ఈ పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ప్రధానంగా క్రీడా మైదానంలేని పాఠశాలలు అధిక శబ్ద కాలుష్యం ఉన్న పాఠశాలల ఉంటే వాటి లైసెన్స్ రద్దు చేయ వలసిన అధికార విద్యాశాఖకు ఉన్న వారు ఈ ప్రైవేటు విద్యామాఫియా ఇచ్చే మాములకు లొంగి అవి ఏవి పట్టించుకోవడం లేదు. అలాగే జిల్లా కలెక్టర్ జిల్లా శాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారి నిత్యం తిరిగే జిల్లా కేంద్రంలో ఏ ప్రైవేటు పాఠశాల కూడా పూర్తిస్థాయి విద్యాశాఖ నిబంధనలను పాటించడం లేదని కూడా తెలిసిన వాటి గురించి పట్టించుకోకపోవడం విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులను ఆవేదన గురిచేస్తుంది. చిత్తూరులో ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా ఫీజుల వివరాలను పుస్తకాల రేట్ల వివరాలను ఇతర మెటీరియల్స్ వివరాలను పొందుపరచకుండా నర్సరీవిద్య కోసమే రూ.30 వేలు పదోతరగతి విద్యకు సుమారు రూ.70వేలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు అలాగే పుస్తకాల రూపంలో తమ వైద్య తీసుకోవాలని మరో పదివేల రూపాయలు దండుకుంటున్నారు. ఆ పుస్తకాలను బయట షాపుల్లో తీసుకోవాలంటే కేవలం వెయ్యి రూపాయలు అయ్యే పుస్తకానికి వీరు పదివేల రూపాయల నుండి 15 వేల రూపాయలు తీయడం నిబంధనలకు విరుద్ధమే ఈ విషయం జిల్లా విద్యాశాఖకు తెలిసిన వారు అక్కడికి పోకపోవడం మరింత విడ్డూరంగా కనిపిస్తోంది. ప్రధా నంగా ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు 10వ తరగతి పుస్తకాలను ఇప్పటినుండే చదివిస్తూ విద్యార్థులను తమ ఆర్థిక వనరులకు సైనికులుగా మొలిచే విధంగావిద్యను అందిస్తున్నారు. జిల్లా కేంద్రం లోని అదేవిధంగా ఇతర మండలాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి ప్రతిరోజు నాలుగైదు పాఠశాల గురించి నేటిదినపత్రిక సూర్య పాఠకులకు ముందు తీసుకురానున్నది. అదేవిధంగా జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో స్థానిక కట్టమంచి వెంకుస కల్యాణ మండపం సమీపంలో వెలసిన ప్రైవేట్ మాఫియా లీడర్ కు సంబంధించిన పాఠశాల గురించి కూడా పాఠకులకు తెలియజేయునన్నాము.

---

## బీసీ సంక్షేమ సంఘం తిరుపతి అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్



**తిరుపతి సిటీ, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర అధ్యక్షులుగా శేషాద్రి మొదలియార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం తిరుపతి ప్రెస్క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఆవులపాటి బుజ్జిబాబు చేతుల మీదుగా శేషాద్రి మొదలియార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. శేషాద్రి మొదిలియార్ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో బీసీల బలోపేతానికి తన వంతుగా శక్తివంచిన లేకుండా కృషి చేస్తానన్నారు. చట్ట ప్రకారం బీసీలకు రావాల్సిన రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్ల కోసం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆవులపాటి బుజ్జిబాబు నేతృత్వంలో పోరాటం చేస్తామన్నారు. తిరుపతి నియోజకవర్గంలోని 50 డివిజన్లో ఉన్న బీసీల అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించే దిశగా జిల్లా కమిటీని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానన్నారు. తనను నమ్మి నగర అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, నియమిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజ్ గౌడ్, సంఘం జిల్లా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మునస్వామి కూడా పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ను పరిశీలించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మేజర్న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ను బుధవారం ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్ పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా ఆహారం శుచిగా ఉందా లేదా అన్న విషయమై ఆహారం స్వీకరిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అయితే సుచిగా, వేడిగా, రుచికరమైన ఆహారం లభిస్తుందని వారు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అన్న క్యాంటీన్లోని భోజన సదుపాయాలను పరిశీలించి ప్రజలతో కలిసి భోజనం చేయడం జరిగింది.



## రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేక పనిభారంతో సతమవుతమవుతున్న సిబ్బంది

**తిరుపతి రూరల్, మేజర్న్యూస్:** తిరుపతి అర్బన్ మండలంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గత రెండు నెలలుగా లేకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాధితులు కూడా తామే నిర్వర్తించడంతో ఎక్కువ పని భారంతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా తిరుపతిఅర్బన్ మండలంలో నగర పరిధిలో 50వార్డులకు సంబంధించి దాదాపుగా రెవెన్యూ కార్యాలయంలో రోజుకి సర్టిఫికెట్లు కొరకు, ప్రోటోకాల్, ఇతరత్రా ఫైల్స్, క్షేత్రస్థాయిలో పర్యటన వంటివి చూసుకోవడానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కచ్చితంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే తిరుపతి అర్బన్ మండలంలో పనిచేస్తు న్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ బదిలీ కావడంతో గత రెండు నెలలుగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుర్చీ ఖాళీగా కనిపిస్తుంది. దీంతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ విధులు కూడా అర్బన్ మండలంలో పనిచేస్తున్న డిటిస్థాయి అధికారులే అదనపుపని భారం మోయాల్సి వస్తుంది. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తిరుపతి అర్బన్ మండలంలో ఖాళీగా ఉన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ సీటును భర్తీ చేసి, సిబ్బంది పని భారాన్ని తగ్గించి, నగర ప్రజల అవసరాల కొరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.





## ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్:** పకడ్బందీగా ఆధార్ నమోదు ప్రక్రియను చేపట్టండని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.



బుధవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆధార్ నమోదు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ అనుసంధానంగా ఉందని, ఆధార్ నమోదులో పొరపాట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2011 నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాల ప్రత్యేకంగా కుప్పం, నగిరి నియోజకవర్గాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు, వైద్య, విద్య, ఐసిడిఎస్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మన జిల్లా 58శాతం ఉన్నదని 0-5 సంవత్సరాల పిల్లలు, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలలో ఉండే పిల్లలు నమోదు అయినారా లేరా పరిశీలించాలని ఐసిడిసి అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ నెల నాటికి జిల్లాలో ఆధార్ నమోదు వందశాతం ఉండాలి, బర్త్ సర్టిఫికెట్ జారీ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. త్వరలో సంబంధిత ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపాలిటీ కమిషనర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో మొత్తం 226ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, అందులో 117గ్రామ, వార్డు సచివాలయాలు, 7ఈ-సేవా సెంటర్లు, 9 పోస్ట్ ఆఫీసులు, 9 బిఎస్ఎన్ఎల్ ఆఫీసులు, 14 బ్యాంక్లు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. యూనివర్సల్ క్లయింట్" ఫంక్షనాలిటీ కోసం జూలై 2024లో విడుదల చేసిన స్పెసిఫికేషన్కు అనుగుణంగా ఈ క్యాంప్ కిట్లను అప్గ్రేడ్ చేయడం, ఎల్వన్ పరికరం, ఆర్డి ఆక్టివ్ ఎల్జీరో పరికరం తక్షణ కొనుగోలు, ఇది ఆపరేటర్ సింక్ ఈ క్యాంప్ క్లయింట్లో డిస్క్లోజర్ కోసం అవసరం 192 వెర్షన్ నుండి తప్పనిసరి అన్నారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ రవికుమార్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, డీఎంహెచ్వో, డీఈఓ పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం





**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయంలో బుధవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు పాల్గొన్నారు. ముందుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వ భూపాల వాహనంలో ఉభయ దేవేరులతో కూడిన మలయప్ప స్వామి వారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనంద నిలయం లోని మూల విరాట్టుకు, బంగారు వాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టు వస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈఓ, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామి వారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాద వస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు పెద్ద జీయర్‌కి, చిన్న జీయర్‌కి, టీటీడీ తరఫున ఈఓకి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. రూపాయి హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది.

**వార్షికలెక్కలు ప్రారంభించిన రోజు...** సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుండి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి – ఏప్రిల్ నెలలకు మార్చారు. పుష్పపల్లకీపై స్వామి, అమ్మవారు నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని

# 40ద్విచక్ర వాహనాలపై కేసు నమోదు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి–కరకంబాడి రహదారిలో ద్విచక్ర వాహనదారులపై బుధవారం వాహన అధికారులు తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ వాహన తనిఖీలలో ఉండటం గమనార్హం. వాహన తనిఖీల లో 40 ద్విచక్ర వాహనాలపై కేసు నమోదు చేశారు, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనాలపై కేసులు నమోదు



చేశారు. ద్విచక్ర వాహనదారులపై అపరాధ రుసుముగా రూ.50వేలను వసూలు చేయడం జరిగింది. ద్విచక్రవాహనదారుల అందరికీ రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తూ మొదటిసారి నమోదు చేసే వాహన తనిఖీ రసీదులకు అపరాధ రుసుము వసూలు చేస్తామని తదుపరి రెండవసారి ఇలాంటి మోటర్ వాహన నియమ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో న్యాయ స్థానం నందు విచారించవలసి ఉంటుందని హెచ్చరించారు వేగ పరిమితులకు కట్టుబడి వాహనాలు నడపాలని రహదారి పరిస్థితులకు అనుగుణంగా వేగ నియంత్రణ చేసుకోవాలని



తెలియజేశారు. అలాగే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న హెల్మెట్ మాత్రమే ధరించాలని సూచనలు ఇచ్చారు. ఈ వాహన తనిఖీల లో మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస రావు, అతికానాజ్ పాల్గొన్నారు.

# పీహెచ్‌సీల పరిధిలో గర్భిణీల నమోదు పక్కాగా జరగాలి

### చైల్డ్ రిజిస్ట్రేషన్ నమోదుపై శ్రద్ధ పెట్టి ప్రతి బిడ్డకు నిర్దేశించిన సమయంలో వ్యాక్సినేషన్ చేయడంపై దృష్టి పెట్టండి... జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మాతా శిశు సంరక్షణలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు వారి పరిధిలో గల ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు బాధ్యతాయుతంగా పనిచేసేలా మెడికల్ ఆఫీసర్లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో



జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులతో మూడు మాతృ మరణాలపై కొలమాసనపల్లె, ఓగు, విజలాపురం పిహెచ్‌సిలలో జరిగిన మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌సిహెచ్ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు, వారికి ఇవ్వవలసిన సేవలు ఖచ్చితత్వంతో పూర్తిస్థాయిలో అందించిన ఎడల పూర్తి స్థాయిలో మాతా శిశుమరణాలు నివారించ వచ్చున న్నారు. గర్భిణీ స్త్రీల నమోదులో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా అంగన్వాడీ రిజిస్టర్ నందు సరి చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు సరైన సమయంలో పోషకాహారం అందించడం ద్వారా రక్తహీనత సమస్యలను నివారించవచ్చునన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణీలలో రక్తహీనత సమస్య తలెత్తకుండా గర్భధారణ దాల్చిన సమయం నుండి డెలివరీ అయ్యేంత వరకు ఆ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. దీనితోపాటు హై రిస్క్ గర్భవతుల పట్ల ఎప్పటి కప్పుడు వారి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకొని అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు బిపి, షుగర్, హైబిపి చెక్ చేస్తూ, అవసరమైతే సుక్రోస్ ఇంజక్షన్ ను వేయించి రక్తహీనత లేకుండా పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తు సేవలు అందిస్తే రక్తహీనత లేకుండా చూడొచ్చని తెలిపారు. అంగన్వాడి నందు ఇచ్చే పౌష్టికాహారాన్ని తనిఖీ చేయాలన్నారు. భవిష్యత్తులో మాతృ మరణాలు జరగకుండా జిల్లా స్థాయిలో ప్రాథమిక స్థాయిలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పుట్టిన ప్రతి బిడ్డను రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా వారికి నిర్దేశించిన సమయంలో వాక్సినేషన్ వేసి పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు చూసేందుకు అవకాశం ఉంటుందని ఈ విషయంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బాధ్యతాయుతంగా పనిచేయడంలో మెడికల్ ఆఫీసర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు, చిల్డ్రన్ రిజిస్ట్రేషన్‌లో సంబంధించి ప్రతి పిహెచ్‌సి పరిధిలో మెడికల్ ఆఫీసర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంతో ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

# విద్యా నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే

**కెవిబిపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని పెరిందేశం దేశం గ్రామంలోని హెచ్ డబ్ల్యూ పరిధిలోని మోడల్ ప్రైమరీ స్కూల్‌ను సుపరిపాలనలో భాగంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సందర్శించారు. విద్యానాణ్యతను, ఉపాధ్యాయుల యొక్క పనితీరును తానే స్వయంగా పరిశీలిస్తూ అలాగే విద్యార్థుల్లోని నైపుణ్యాభివృద్ధిని పరిశీలించారు. మోడల్ ప్రైమరీ స్కూల్లో కావలసినట్టు సదుపాయాలు ఉన్నాయా లేవా అని తెలుసుకొని అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన మెనూను పరిశీలించి సూచనలు ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం భోజనసమయంలో కోనేటి ఆదిమూలం, మండల విద్యాశాఖ అధికారి వారు స్వయంగా పిల్లలతో ముచ్చటిస్తూ కూర్చొని మధ్యాహ్న భోజనం తిన్నారు. అనంతరం విద్యార్థుల్లో ప్రతి ఒక్క నైపుణ్యతను వెలికి తీయాలని మోడల్ ప్రైమరీ స్కూల్ యొక్క ప్రధానోపాధ్యాయులు వారికి, ఉపాధ్యాయులకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనలు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు ప్రతి ఒక్కరికి అందాయా లేదా అని పరిశీలించడం జరిగింది. ప్రతిరోజు విద్యార్థుల హాజరు నమోదు, పాఠశాల యొక్క ఆన్లైన్ వివరాలను కూడా పరిశీ లించారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తూ డ్రాపోర్ట్స్ లేకుండా చేసి అలాగే విద్యార్థి విద్యార్థులు అధికసంఖ్యలో ఎన్రోల్మెంట్‌ను పెంచే విధంగా సూచించేలా ప్రధానోపాధ్యాయులకు తగుసూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కేవిబి పురం మండల విద్యాశాఖ అధికారుల వారు లక్ష్మీపతి, రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాలలు అభివృద్ధి వైపు వెళ్లేలా ప్రతి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు సీఆర్పీలు వి సూపర్ , రవి, ప్రమీల, దేవసేన పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలు అభివృద్ధి : ఎమ్మెల్యే గురజాల

**గుడిపాల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా, సంతోషంగా ఉన్నారని, క్షేత్రస్థాయి పర్యటనలో ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నియోజకవర్గ గుడిపాల మండలంలోని పానాటూరు, గొల్లమడుగు, బొమ్మసముద్రం, మరకాలకుప్పం గ్రామపంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి వద్ద వృద్ధులు, మహిళలు, రైతులను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనుపు గ్రామానికి నూతనంగా వేసిన బీటీ రోడ్డును ప్రారంభించారు. గ్రామాల్లో తెదేపా జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బానాయుడు, సొసైటీ చైర్మన్ ప్రతాప్ నాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, నాగరాజు యాదవ్, సుమతి, హరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంజాయి, ఇసుక, బియ్యం, గ్రావెల్ స్మగ్లింగ్, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి : ఎమ్మెల్యే గాలి భాను



**నగరి, మేజర్ న్యూస్:** గంజాయి, ఇసుక, బియ్యం, గ్రావెల్ స్మగ్లింగ్, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపండి –అధికారులకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాలు నగరిలో ఇసుక, బియ్యం, గ్రావెల్, గంజాయి స్మగ్లింగ్ చేస్తూ అక్రమ రవాణా చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పోలీస్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు.. మంగళవారం నగరి ఆర్డీఓ కార్యాలయం నందు అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఇటీవల అంతరాష్ట్ర ఇసుక భారీ అక్రమ రవాణా ను గుర్తించి పట్టుకుని కేసులు నమోదు చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.స్మగ్లింగ్ అరికట్టడంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని తెలిపారు.

## అల్పాహారం వితరణ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి ఆధ్వర్యంలో ప్రసూతి ఆసుపత్రి ఆవరణలోని గర్భిణీ స్త్రీల సహాయకులకు బుధవారం ఉచితంగా అల్పాహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి హాజరై 325 మందికి ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే 72 మందికి షుగర్, బీపీ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహించారు. దాతల సహకారంతో అన్నదానం నిర్వహించామని తెలిపారు.ఇందులో లైన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి గరుడాద్రి కార్యదర్శి సి చక్రపాణి, కోశాధికారి వి పురుషోత్తం నాయుడు, ఉపాధ్యక్షులు జి శంకర్, సభ్యులు రామారావు, మురళి, షేకిజా, లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భాస్కర్ నాయుడు మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే థామస్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గొడుగు చింత మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. వెదురుకుప్పం మండలం గొడుగు చింత గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్ నాయుడు మృతి చెందడంతో ఎమ్మెల్యే బుధవారం ఆ గ్రామానికి చేరుకున్నారు. పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీలో భాస్కర్ నాయుడు కీలకమైన నాయకుడిగా పని చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు భాస్కర నాయుడు మృతి పట్ల నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి :రాష్ట్ర లీగల్ కార్యదర్శి



**గూడూరు, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దష్ఫుట్ఇకి తీసుకెళ్లడమే జనవాణి లక్ష్యమని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, నెల్లూరు నగర జనసేన అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్ మల్లెపు విజయ లక్ష్మిలతో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజల అర్జీలకు సత్వర పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తామన్నారు.

## ఎస్ఐ హరిప్రసాద్‌కు సన్మానం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ బీజేపీ అధ్యక్షులు యం.జగదీష్ రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కార్యకర్తలు బుధవారం ఎస్ఐ హరిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలసి శాలవ తో సన్మానించి మోడీగారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మల్లికా రాణి బీజేపీ సీనియర్ నాయకులు పెద్దమటం బాబు నానాబాల కుమార్ అరవపల్లి వెంకటరెడ్డి చంద్ర రాజు, మణి మొదలియార్ టీవీఎస్ ప్రసాద్ ఉమా శంకర్ శివయ్య విజయ్ సుబ్రమణ్యం రెడ్డి గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులు సమస్యల పరిష్కారానికై వినతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏళ్ల తరబడి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సేవలందిస్తున్న ఎన్.ఎం.ఆర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికై చొరవ తీసుకోవాలని అసోసియేషన్ నేతలు కోరారు. ఈమె మేరకు బుధవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో ఎస్వీయూ ఎన్ ఎమ్ ఆర్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు సిద్దయ్య, కామేష్, సురేష్, జగదీష్, వాసు, జయచంద్ర మర్యాదపూర్వకంగా కలసి వినతి అందజేశారు. వర్సిటీలోని కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను తుడా చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. విసీతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. శ్రీవారి ఆశీస్సులతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.


## సుపరిపాలనలో విద్యా నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే కోనేటి



**కెవిబిపురం మేజర్ న్యూస్:** మండలంలోని పెరిందేశం దేశం గ్రామంలోని హెచ్ డబ్ల్యూ పరిధిలోని మోడల్ ప్రైమరీ స్కూల్ ను సుపరిపాలనలో భాగంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సందర్శించారు. విద్యా నాణ్యతను మరియు ఉపాధ్యాయుల యొక్క పనితీరును తానే స్వయంగా పరిశీలిస్తూ అలాగే విద్యార్థుల్లోని నైపుణ్యాభివృద్ధిని పరిశీలించడం జరిగింది. మోడల్ ప్రైమరీ స్కూల్లో కావలసినట్టు సదుపాయాలు ఉన్నాయా లేవా అని తెలుసుకొని అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన మెనూను పరిశీలించి సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం భోజన సమయంలో కోనేటి ఆదిమూలం మరియు మండల విద్యాశాఖ అధికారి వారు స్వయంగా పిల్లలతో ముచ్చటిస్తూ కూర్చొని మధ్యాహ్న భోజనం తినడం జరిగింది. అనంతరం విద్యార్థుల్లో ప్రతి ఒక్క నైపుణ్యతను వెలికి తీయాలని మోడల్ ప్రైమరీ స్కూల్ యొక్క ప్రధానోపాధ్యాయులు వారికి మరియు ఉపాధ్యాయులకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనలు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా కార్యక్రమ పథకాలను, విధివిధానాలను విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు ప్రతి ఒక్కరికి అందాయా లేదా అని పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, తల్లిదండ్రులు సీఆర్పీలు వి సూపర్ , రవి, ప్రమీల, దేవసేన పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సీతారాములు కళ్యాణోత్సవం

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి పంచాయతీ కొలింపల్లి సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణప్ప ఆధ్వర్యంలో అభయాంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా సీతారాములకు వేద పండితులు సత్యనారాయణ శర్మ సాంప్రదాయపద్ధంగా వివాహం నిర్వహించారు. అనంతరం గానక చేరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

**– రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు 'సింగంశెట్టి'**



**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పంచాయతీల అభివృద్ధికి కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. వెలగపూడి లోని సచివాలయంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ ను సుబ్బరామయ్య బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పంచాయతీల కు రావలసిన నిధులు, సర్పంచులకు సకాలంలో ఫండ్స్ విడుదల చేస్తే గ్రామాల అభివృద్ధి మరింత జరిగే అవకాశం ఉందని మంత్రికి వివరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి త్వరలో నిధుల విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కొండమిట్ట జాతరలో బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర జాతర సందర్భంగా సురేష్. వార్డు ప్రజలు ఆహ్వానం మేరకు వెళ్లి అమ్మవారిని బిజెపి నేత కోల ఆనంద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దివ్య ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, ప్రజలు ఎల్లవేళలా అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కొరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండమిట్ట అమ్మవారికి సారె సమర్పణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని ఎన్టీఆర్ నగర్ కొండమిట్ట అమ్మవారికి జాతర సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మ కర్తల మండలి అధ్యక్షులు అం జూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి సారె సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ కొండమిట్ట ప్రాంతంలో జాతర సందర్భంగా నన్ను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంజూరు తారక మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ పున్నమిట్ట ప్రాంతంలో మా మిత్రుడు జలమాల గురవయ్య ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అమ్మవారి జాతర సందర్భంగా గత 20 సంవత్సరాలుగా నన్ను ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జనమాల గురవయ్య, జె సుశీల. ఎంఆర్ మురళి యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, కొల్లూరు హరినాథ్ నాయుడు,బాల్ శెట్టి విజయ్ శేఖర్, జూమ్లేష, షఫీ, కనిపకం సురేష్, అస్లాం, పెరుమాళ్ చౌదరి, మల్లెంభాకం మునికృష్ణారెడ్డి, చెంబెటి సురేష్, శివ, వెంకీ, భాను, మనీ, సుబ్రహ్మణ్యం, హరి, మనోహర్, దినేష్, పండు, గోపి, మహిళలు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చెనాయుడుని కలిసిన సింగంశెట్టి



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** వెలగపూడి లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ను బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, క్రియేషన్ అగ్రి అండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి శాలువతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలను సింగంశెట్టి సుబ్బరామయ్య అందజేశారు. క్రియా జన్ అగ్రి అండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సోమరాజు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో బయో ఫెర్టిలైజర్స్ ను విక్రయించడానికి అవసరమైన లైసెన్సులను త్వరగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు.


## ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై ప్రదర్శనశాల ఏర్పాటు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ మన జీవితంలో భాగమైనప్పటికీ దాని వినియోగంపై నియంత్రణ లేకుంటే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య అన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కళాశాల వృక్ష శాస్త్ర విభాగం, కళాశాల ఇకో క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు విద్యార్థులతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు, ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనశాలను సందర్శించి ప్లాస్టిక్ వినియోగం పట్ల అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జె.కోటేశ్వరరావు, ఇకో క్లబ్ కన్వీనర్ ఎస్. పద్మావతి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుజన, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, అధ్యాపకులు డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ, డాక్టర్ శ్యామ్సన్ రాజు, డాక్టర్ కందేరి శ్రీదేవి, డాక్టర్ వసంత కుమార్, టి.నరసింహులు, డాక్టర్ పి. హరిబాబు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ఓరియంటేషన్ క్లాసులు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ నేతృత్వంలోపోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు ఉచితంగా ఓరియంటేషన్ క్లాసులు వారం రోజులపాటు నిర్వహిస్తారని మొదటి రోజైన బుధవారం వందమంది కంటే ఎక్కువ విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు అన్నారు.






## రాజీ మార్గమే ఉత్తమ పరిష్కారం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాజీ మార్గమే ఉత్తమ పరిష్కారం' తోనే సాధ్యమని పరిష్కారం అవకాశం ఉన్న కేసులను రాజీతో సర్దుబాటు చేసుకోవాలని లోక్ అదాలతల ద్వారా కేసులు రాజీతో సత్వరం పరిష్కరించుకోవచ్చని నాయుడుపేట మెజిస్ట్రేట్ మీనా సుందరి పేర్కొన్నారు. నాయుడుపేటలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియేషన్ ఫర్ ది నేషన్‌పై పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద నుంచి బజారు వీధుల మీదుగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో జడ్జి మీనాక్షి సుందరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మీనాక్షి సుందరి మాట్లాడుతూ మాట్లాడు ప్రజలకు 90రోజుల పాటు జరగనున్న లోక్ అదాలత్ సేవలను వినియోగించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా ఏళ్లతరబడి పరిష్కారం కాని దీర్ఘకాలిక కేసులను పరిష్కరించు కుని లబ్ధిపొందాలన్నారు. లోక్‌అదాలతలో కేసులు పరిష్క రించుకుంటే నగదు, సమయం ఆదా అవు తుందన్నారు.

## ఆరోగ్య కరమైన ఆహారం, శారీరక వ్యాయాయమే విద్యార్థులకు మంచి ఆరోగ్యం





**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎఎఫ్‌సి ఒకేషనల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారి యర్స్ ఆధ్వర్యంలో, కే సి హాస్పిటల్, కుప్పం వారిచే ఉచిత వైద్య శిబిరంను బుధవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 450 మందికి పైగా విద్యార్థులు పరీక్షించుకున్నారు. అదేవిదంగా డా. శిల్ప చైతన్య విద్యార్థులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ జ్యోతీశ్వరన్, లయన్స్ క్లబ్ అడ్వైసర్ మాట్లాడుతూ ఈ రోజులో యువత ఆరోగ్య కరమైన ఆహారం, శారీరక వ్యాయామం కొరవడింది. తద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తడం వలన చదువులపై ప్రభావం పడుతుంది కావున ఇలాంటి వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు తెలియజేసారు. సాయి మాత సేవ ట్రస్ట్ జగదీశ్ బాబు కే సి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ శిబి రానికి డా. కొండా రెడ్డి, డా . వినయ్, లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెంథిల్, ప్రసాద్ , చరణ్, శ్రీనివాస్ మూర్తి, గంగాధర్, లియో ఫ్యూచర్ క్లబ్ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మంగళవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయుడు పేట ఇంజనీరింగ్ కార్మికులు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నాయుడుపేటలో నిరసన వ్యక్తం చేశారు. బుధవారం కూడా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో పాల్గొని స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా , ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి.చెంగయ్య, సిఐటియు తిరుపతి జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఇంజ నీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెలో ఉన్నారని అన్నారు సమ్మెలో భాగంగా ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు నాగరాజు, శ్రీని వాసులు, కాలేశా, రమేషు, చిరంజీవి, లీలామోహన్, రామచంద్రయ్య, కృష్ణ పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఈడికి పల్లి గ్రామానికి చెందిన లేట్ రాధాకృష్ణ కుమారుడు అనిల్(27) భార్యాభర్తల గొడవపడి భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తావంతో బుధవారం ఫ్యానుకు కురివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతదేశాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్వర్ణ పంచాయితీలపై సెక్రటరీలతో డిఎల్‌పి సమీక్ష



**కోట, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ సుస్థిరాభివృద్ధి, డిజిటలైజేషన్ కొరకు కూటమి ప్రభుత్వము స్వర్ణ పంచాయితీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో గూడూరు డిఎల్‌డిఓ వాణి కోట మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో పంచాయతీల పారిశు ధ్యము, నీటి సరఫరా, బంగారు కుటుంబాలకు మార్గదర్శల ఎంపిక, స్వర్ణ పంచాయితీ పురోగతి సచివాలయలు మరియు పంచాయతీల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.స్వర్ణ పంచాయతీలో భాగంగా కచ్చితంగా ప్రతి ఇంటికి డిమాండ్ ఆన్లైన్ నందు ఎటువంటి తప్పులు లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. మూడు రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యము ,నీటి సరఫరా, ట్యాంక్ క్లీనింగ్ కచ్చితంగా జరగాలని ,మురికి కాలువలు శుభ్రం చేయాలని మరియు రాబోయే వర్షాకాలంలో ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో వేణు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంపై విద్యార్థులకు అవగాహన




**పలమనేరు మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు బుధవారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా పలమనేరు లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గుడియాత్తం రోడ్డు నందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ భాస్కర్ మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల సమస్యలు మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు. సామరస్యంగా పరిష్కరించు కోవడం సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని తెలిపారు. అనంతరం విద్యా ర్థుల ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరి పుల్లఖాన్, సయ్యద్ మోహిద్దీన్, హెచ్ఎం షంషీర్, తదితరులు పాల్గొన్నారు.

### అండగా ఉంటా పార్టీ కోసం పని పనిచేయండి: కిలివేటి



**తడ మేజర్ న్యూస్:** స్థానిక పున్నమి రెస్టారెంట్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్యే, వైకాపా సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య సారధ్యంలో మండల కన్వీనర్, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, రికాలింగ్ చంద్రబాబు'స్ మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేసంలో కిలివేట్ పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క పథకాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేసే మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని వైయస్‌ఆర్సీపీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూడి మాజీ సర్పంచ్ మురుగన్, వాసు, తిరుమల, సుందరం, సిహెచ్ రమేష్, ఎం రమేష్, రాజకుమార్, రామాపురం ఎంపీటీసీ సుధాకర్, తడకండ్రిగ సర్పంచ్ శశి కుమార్, జయ కుమార్ మరియు వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయంలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక సుందరరాజ పురం విజయం సీబీఎస్ఈ పాఠ శాలలో విద్యా సంస్థల అధినేత డా' ఎం. తేజో మూర్తి అధ్యక్షతన బుధవారం ఇన్వెస్టిట్యూర్ వేడుకలు నిర్వహించారు. ఓటింగ్ ద్వారా ఎంపికైన పాఠశాల క్యాబినెట్ లోని సభ్యులు హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, తదితరులకు ఫ్లాష్లు, బ్యాడ్జీలు ప్రధా నం చేశారు. వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయు రాలు ఎస్. అఖిల రమేష్ మాట్లాడుతూ ఎలక్షన్లలో గెలిచిన విజేతలకు పాఠశాల యొక్క నియమ నిబంధనలను క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డా. ఎం. శైలజ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉండాలని, ఎంపికైన వారు విధులు సక్రమంగా నిర్వర్తించాలని మాట్లాడారు. యాజమాన్యం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్. అఖిలారమేష్, శ్రీదేవి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ సుపరి పాలనలో తొలి అడుగు అని సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ ముని రాజా నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్యులు గాలి చలపతి నాయుడు ఆధ్వర్యంలో యూనిట్ ఇన్చార్జ్ లెక్కల మురళి నాయుడు, చింతపట్ల భాస్కర్ నాయుడు. పిల్ల మేడు పంచాయితీ భూతి ఇన్చార్జి డి బాలకృష్ణ జి బాలకృష్ణ అధ్యక్షతన, పిల్ల మేడు పంచాయతీ, దయనేడు మామిడి గుంట, కాలనీలో కూటమి ప్రభు త్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్త యిన సందర్భంగా ప్రభుత్వం తెచ్చిన సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో నాయకులు పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు వెంక టసుబ్బయ్య, వెంకటాచలం. సురేష్, కొండయ్య, బాలరాజు, మండల సీనియర్ నాయకులు రామానా యుడు, కమల్, ఎస్సీ సెల్ నాయకులు భాస్కరయ్య, గున్నయ్య, చలపతి, చంద్రారెడ్డి, కొండల రామచంద్ర, కొమ్మునుగుంట విజయ కుమార్, బోనుపల్లి రాజేంద్ర, చిట్టతూరు బాబు, గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మూలస్థాన ఎల్లమ్మ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థా నలో ఈ సంవత్సరం మార్చి 26 తేది నుండి ఈనెల 16 తేది వరకు (112రోజులు) భక్తులు హుండీలు ద్వారా సమ ర్పించిన కానుకలు లెక్కిం చారు. దేవదాయ ధర్మదాయ శాఖ, తిరుపతి డివి జను తనికీదారు పి. ఫణిరాజశయన పర్యవేక్షణలో బుధవారం చంద్రగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, పోలీసులు, రెవిన్యూ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఉత్సవకమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఉత్సవకమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. అందులో రూ.8,16,473ల ఆదాయం వచ్చినటు ్లఆలయ కార్యనిర్వహ ణాధికారి కె. మమత తెలియజేశారు.

## సమతుల్యాహారం ఆరోగ్యకరమైన జీవనశైలికి తొలి అడుగు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎస్.ఓ.ఎస్ చైల్డ్రన్స్ విలేజ్ - తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కుటుంబ బలోపేతం కార్యక్రమం ఎఫ్ఎస్‌పిలో భాగంగా పోష కాహారం సమతుల్యాహారంపై ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం విజయవం తంగా నిర్వహించబడింది. ఈ శిక్షణలో మహిళలకు పోషకాహారంపై అవగాహన పెంపొందించి, కుటుంబ సమగ్ర ఆరోగ్య అభివృద్ధికి దోహదపడేలా ప్రత్యేకంగా రూపొందించబడింది. ఈ శిక్షణలో అక్కుర్తి, పల్లం, చింతలపాలెం క్లస్టర్ల నుండి వచ్చిన 80 మంది సంరక్షకులు పాల్గొన్నారు. ప్రముఖ ఆరోగ్య ఫిట్నెస్ నిపుణురాలు డా. గిరిజా కుమా రి ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శరీరానికి అవస రమైన ప్రాథమిక పోషక పదార్థాలైన విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్ల ప్రాముఖ్యతపై శాస్త్రీయంగా వివరణ ఇచ్చారు. అనారోగ్య నివారణలో సమతుల్యాహారం, సీజనల్ ఫుడ్స్ పాత్రను ఆమె అత్యంత సరళమైన పద్ధతిలో వివరించారు. అదే సమయంలో, సీజనల్ వ్యాధులపై అవగా హన కల్పించే ప్రత్యేక సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌పి లోకేషన్ ఇన్‌చార్జ్ సత్యనారాయణ, సహొద్యోగులు మునిరత్నం, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ స్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థా నం బుధవారం రాత్రి వైభవంగా నిర్వ హించారు. ఆలయం వద్ద శుద్ధి అనంతరం పవిత్ర జలాన్ని ప్రోక్షణం చేశారు. వేద పండితులు మంత్రోచ్చారణ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి

**- డిఎల్‌డిఓ వాణి**



**వాకాడు, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించి అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత ఉందని డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వాణి రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం ఉదయం వాకాడు లోని బీసీ కాలనీ నీ అకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి రోడ్లు, డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సర్వేలు సకాలంలో పూర్తి చేయాలి, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేయాలన్నారు. గృహ యజమానులు పారిశుధ్య కార్మికులు కార్మికులతో సహకరించాలి, సమిష్టి కృషితో అభివృద్ధి పనులను చేసుకోవచ్చు అన్నారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నాము, పూర్తిస్థాయిలో అన్ని సక్రంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సర్వేలు తదితర విషయాలను ఎంపీడీవో శ్రీనివాసులు డిడిఓ కి వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో
# భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### టీటీడీ ఈఓ శ్యామలరావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్నమయ్య భవన్‌కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో జులై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలసి బుధవారం ఉదయం పరిశీలించారు. కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవాణి టికెట్ల సమాచారాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఎన్‌సీ, హెచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం తిరుమలలోని ఫుడ్ వాటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి అక్కడ చేపడుతున్న పరీక్షల గురించి సిబ్బందితో ఆరా తీశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా ఆహార, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రమణ్యం, డిప్యూటీ ఈఓలు వెంకటయ్య, భాస్కర్, సోమన్నారాయణ, డీఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పుష్ప పల్లకిపై శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థానం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీవారికి పూజలు నివేదనలు పూర్తి అయిన అనంతరం బంగారు వాకిలిగంట మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి, స్వామి వారి సేనాధిపతి విశ్వక్సేనులవారులను వేంచేపు చెసి కొలువును శాస్త్రోక్త0గా నిర్వ హించారు. ఆగమ అనుసరం పట్టువస్త్రాలు వెండిపళ్ళెంలో ఉంచు కొని పెద్ద జీయంగార్ సీరస్సుపై ఊరేగింపుగా తీసుకొచ్చి ఆనంద నిలయంలో సమర్పించారు. సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి పుష్పపల్లకిపై తిరుమాడ విధులలో విహరిస్తూ భక్తు లకు దర్శనమిచ్చారు. మూడు రోజులు 40 మంది నిపుణులు ఈ పుష్ప పల్లకిని తయారు. చేశారు. చెన్నైకి చెందిన దాత సహకారంతో ఒక టన్ను సాంప్రదాయ పుష్పాలను చెన్నై, బెంగళూరు, తిరుపతి నుండి తెప్పించారరు. దివ్యాంగ సుందరంగా తయారు చేసిన పుష్ప పల్లకిపై శ్రీ వేంకటేశ్వ రుడికి చేసేందుకు రెండు కళ్ళు సరిపోవని భక్తులు అంటున్నారు.





# బంగారు కుటుంబాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందచేసి భరోసా ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** పేదరికం నిర్మూలన దిశగా పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్‌కలెక్టర్ శుభంబన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘు వాన్షీ, మార్గదర్శకులతో కలిసి పి4పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి4 కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టాప్ 10శాతం వాళ్ళు బాటమ్ 20శాతం గల బంగారు కుటుంబాలను గుర్తించి వారికి అవసరాల మేరకు విద్య, నైపుణ్యం తదితర వారికి కావాల్సిన అవసరాలను కల్పించడం, భరోసా ఇచ్చేలా చూడాలన్నారు. బంగారు కుటుంబాలతో మార్గదర్శకులు దీర్ఘకాలిక సంబంధం కలిగి వారికి అండగా ఉండాలని తెలిపారు. ఈనెల 19వ తేదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాకు రానున్నారని, ప్రజావేదికలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శకులతో ముఖ్యమంత్రి ఇంట్రాక్షన్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తాజ్ హోటల్, రాస్, అమరరాజా, రోటరీ క్లబ్, పాయ్ వైస్రాయ్ హోటల్‌కు సంభందించిన ప్రతినిధులు మార్గదర్శకులు పాల్గొన్నారు.




జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

# ఆడి కృత్తిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆడికృతిక బ్రహ్మోత్సవాలకు బుధవారం అంకురార్పణ పూజలు నిర్వహించారు. వళ్ళీ, దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో దివ్యాలంకార శోభితులుగా తీర్చి దిద్దారు. చెంగల్వరాయ స్వామి ఆలయ మండపంలో కొలువుతీర్చి ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతూ పూజలు నిర్వహించారు. చివరిగా హోమ పూజలు జరిపారు. వళ్ళీ, దేవసేన సమేత చెంగల్వ రాయస్వామి ఉత్సవ మూర్తులను అంబారీపై కొలువు తీర్చి పురవీధుల్లో ఊరేగించారు. ఈ ఉత్సవంలో ఆలయ కార్యనిర్వహణాధి కారి బాపిరెడ్డి, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.





## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్: 9346318232 | ఫోన్ నెంబర్: 6301107116 |

## అల్లాబక్షును పరామర్శించిన వైయస్సార్సీపీ నాయకులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ఆర్సీపీ మైనార్టీ నాయకులు అల్లాబక్షును జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ కరీముల్లా బుధవారం పరామర్శించారు. రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని ముత్యాలమ్మ గుడి వీధికి చెందిన అల్లాబక్షు గత వారం రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లాలు ఆయన ఇంటికి వెళ్లి తాము ఉన్నామని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు శ్రీనాథ్ నాయుడు, బావాజీ సాహెబ్, మహబూబ్ బాషా, ఖలీల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో బోయకొండ ఆర్చి వద్ద వాహనాల తనిఖీని నిర్వహించారు. ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి అన్నారు. ఆటోలలో ఓవర్లు వేరాదన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## తుడా ఛైర్మన్‌ని సత్కరించిన గంగుడుపల్లి పంచాయతీ ప్రజలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డిని గంగుడుపల్లి గ్రామపంచాయతీకి చెందిన వాసుదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దేవరాజు రెడ్డి, చెంగా రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, గురువారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారు డాలర్స్ దివాకర్‌రెడ్డిని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి దివాకర్ రెడ్డి తుడా ఛైర్మెన్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు అయిన దివాకర్ రెడ్డి హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.



## కేసుల్లో పురోగతి సాధించాలి :డీఎస్పీ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** వివిధ కేసుల్లో వెంటనే పురోగతి సాధించాలని పలమనేరు డిఎస్పి ప్రభాకర్ సూచించారు. బుధవారం డివిజన్ స్థాయిలో స్థానిక పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ మీటింగ్ జరిగింది. ఆయన ప్రసంగిస్తూ వివిధ సమస్యలతో వచ్చేవారిపట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు ఫోక్సో కేసులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పలమనేరు డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లో అర్ధ సంవత్సర నేర పరిశోధన కేసులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు, గంగవరం, పుంగనూరు, చౌడేపల్లి పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు పాల్గొన్నారు.



## మోహన్ రాజ్‌కు ఘన సన్మానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘన సన్మానం చేశారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరం శివాజీనగర్ ఇంటర్నేషనల్ హోటల్ నందు భారత్ వర్చువల్ యూనివర్సిటీ పీస్ అండ్ ఎడ్యుకేషన్ వారి ద్వారా ఈనెల 12వ తేదీ ఉత్తమ సోషల్ సర్వీస్, పొలిటికల్ సర్వీస్ గాను డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, అనంతా పురం సర్పంచ్ శ్యామ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి చంద్ర ప్రకాష్, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంద స్వామి, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి పనులను వేగవంతం చేయాలి: ఎంపీడీఓ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో వలసలు నివారణకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఉపాధి కూలీలకు కోరిన చోట పనులు కల్పించాలని అన్నారు. గూగుల్ లొకేషన్ తో ఉపాధి పనులు మంజూరు చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకం పనులపై రైతులకు అవగాహన కల్పించి పనులు మంజూరు చేయాలన్నారు. అలాగే మండలంలో పశువులకు త్రాగునీటి కోసం నిర్మించిన నీటి తోటలకు కులాయి కనెక్షన్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు ఎక్కడైనా నీటి కనెక్షన్ ఏర్పాటు చేయకపోతే బిల్లును నిలిపివేయాలి అన్నారు. ఉపాధిలో ఎలాంటి అవకతవకలు జరిగిన ఉపాధి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన పండ్ల తోటల పెంపకం ను పూర్తి చేయాలన్నారు. అలాగే 17వ తేదీన పల్లె పండుగ కార్యక్రమాన్ని రైతులతో కలిసి విజయవంతం చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఉపాధి కూలీలు చేసిన పనులకు రికార్డులను పూర్తి చేయాలన్నారు. అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలపై నిర్మించుకున్న రైతు వివరాలను ఉంచాలన్నారు. ఫారం ఫండ్‌లు, క్యాటిల్ ఫండ్‌లకు నేమ్ బోర్డులను తప్పనిసరిగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బాలమురళి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్‌లు మల్లికార్జున, మురళి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## కేసుల్లో రాజీనే రాజమార్గం

### సీనియర్ సివిల్ జడ్జి రాఘువేంద్ర

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ల, కోర్టుల చుట్టూ తిరగకుండా మధ్యవర్తిత్వం చేసుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర తెలిపారు. మధ్యవర్తిత్వం –దేశం కోసం అనే నినాదంతో పట్టణ పురవీధుల్లో జడ్జి, పోలీసులు, న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులనురాజి చేసుకునేందుకు న్యాయవాదులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమిటీ ద్వారా రెండు వర్గాల వారు రాజీ నిర్ణయానికి వచ్చి కోర్టులో రాజి పడవచ్చు నని తెలిపారు.

హైకోర్టు, జిల్లా కోర్టులలో కేసులు లక్షల్లో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కక్షిదారులు కోర్టు చుట్టూ తిరిగి కాలయాపన చేసుకోకుండా కేసులు రాజీపడచ్చని తెలిపారు. అనేకమంది కేసుల్లో కోర్టులో చుట్టూరు తిరిగి అప్పుల పాలవు తున్నట్లు తెలిపారు. కేసులను రాజీ చేసుకొని ప్రశాంతమైన జీవితం గడపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ సంస్థల ప్రతినిధులు, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మురేష్ బాబు, కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడుగా నియమితులైన పసపాల సుధాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం విజయవాడలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసి ఆయన జిల్లా పార్టీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల మీద పెట్టే తప్పుడు కేసులపై న్యాయపరంగా కోర్టుల్లో తాను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు వరకు న్యాయపరమైన సలహాలతో పాటు కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులుపై పోరాడుతానని వెల్లడించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా హైకోర్టులో న్యాయవాధిగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందించే సేవలను గుర్తించి కీలక పదవిని అప్పగించామని, ఇకపై మరింతగా సేవలు అందించాలన్నారు.



## కుప్పం అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు: ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీలో తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ (కుటుంబ సాధికార సమితి) సభ్యుడిగా ఉన్న 166బూత్ పరిధిలో బుధవారం పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్ ముఖ్యనాయకులు పాల్గొనడం జరిగింది.



# కనుల విందుగా పుష్ప పల్లకీ ఉత్సవం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివారి ఆస్థానం బుధవారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీవారికి పూజలు నివేదనలు పూర్తి అయిన అనంతరం బంగారు వాకిలిగంట మండపం వద్ద శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి, స్వామి వారి సేనాధి పతి విశ్వక్సేనులవారులను వేంచేపు చెసి కొలువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆగమ అనుసరం పట్టువస్త్రాలు వెండిపళ్ళెంలో ఉంచు కొని పెద్ద జీయంగార్ సీరస్సుపై ఊరేగింపుగా తీసుకొచ్చి ఆనంద నిల యంలో సమర్పించారు. సాయంత్రం శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి పుష్పపల్లకిపై తిరుమాడ విధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మూడు రోజులు 40 మంది నిపుణులు ఈ పుష్పపల్లకిని తయారు. చేశారు. చెన్నైకి చెందిన దాత సహకారంతో ఒక టన్ను సాంప్రదాయ పుష్పాలను చెన్నై, బెంగళూరు, తిరుపతి నుండి తెప్పించారు. దివ్యాంగ సుందరంగా తయారు చేసిన పుష్ప పల్లకిపై శ్రీ వేంకటేశ్వ రుడికి చేసేందుకు రెండు కళ్ళు సరిపోవని భక్తులు అంటున్నారు.





## నూతన శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### టీటీడీ ఈఓ శ్యామలరావు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని అన్నమయ్య భవన్‌కు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో భక్తుల కోసం మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని టీటీడీ ఈఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశిం చారు. తిరుమలలో జూలై 22వ తేదిన భక్తులకు అందుబాటులోకి రానున్న నూతన శ్రీవాణి కేంద్రాన్ని అదనపు ఈఓ వెంకయ్య చౌదరితో కలసి బుధవారం ఉదయం పరిశీ లించారు. కౌంటర్ వద్ద భక్తులు ఇబ్బంది పడకుండా టీ, కాఫీ, పాలు, తాగునీరు, పంపిణీ చేయాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవాణి టికెట్ల సమాచా రాన్ని భక్తులందరికీ తెలిసేలా డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలియజేసేలా చర్యలు తీసుకోవాల న్నారు. అనంతరం ఏఎన్‌సీ, హెచ్‌వీసీ ఉప విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారు లకు పలు సూచనలు చేశారు. నాణ్యతలో రాజీ లేకుండా ఎప్పటికప్పుడు పగడ్బందీగా ఆహార, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సుబ్రమణ్యం, డిప్యూటీ ఈఓలు వెంకట య్య, భాస్కర్, సోమన్నారాయణ, డీఈ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.











# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఇసుక మాఫియా రోజురోజుకు రెచ్చిపోతోంది. రోజుకు వందల ట్రాక్టర్ల ఇసు కను అక్రమంగా తరలిస్తున్నారు.అధికారులు మాత్రం అక్రమార్కులను చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారులపై ప్రత్యేక దృష్టి సారించినా అధికారబలంతో సంబంధిత అధికారులను శాసిస్తున్నారు. అనధికారికంగా ఇసుక తరలిస్తున్నారు. నాయుడుపేట మండలంలో పలుచోట్ల స్వర్ణముఖినదిలో ఇసుక అక్రమ రవాణా ధాటికి రూపురేఖలు మారుతు న్నాయి. పొర్లుకట్టలను సైతం తెగ్గొట్టి, మట్టితో పాటు ఇసుకను రేయింబవళ్లూ అక్రమ రవాణా చేస్తూ, జేబులు నిం పుకుంటున్నారు. అధికార పార్టీ నేతల అండదండలతో ఇసు కాసురులు పేట్రేగిపోతున్నారు. ఏకంగా జేసీబీలతో నదిలో ఇసుకను తవ్వి, ట్రాక్టర్లలో రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు.మండలంలోని చిగురుపాడు వద్ద ఆ ఈ పనులు జోరుగా చేస్తున్నారు. మరోవైపు ఒక్క చిగురుపాడులోనే స్వర్ణముఖి నది వద్ద నాలుగు చోట్ల పొర్లుకట్టలను తెగ్గొట్టి జోరుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అలాగే తిమ్మాజికండ్రిగ. మూర్తిరెడ్డిపాళెం, అయ్యప్పరెడ్డి పాళెం, అన్నమేడు, మర్లపల్లె, వెముగుంటపాళెం, పట్టణంలోని తుమ్మూరు స్వర్ణముఖి నది కాజ్వే, ఎల్డీ సాగరం, బీడీ కాలనీ తదితర చోట్ల స్వర్ణముఖి నది నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా చేస్తున్నారు. ఉచిత ఇసుక పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడబడితే అక్కడ తవ్వకాలు సాగిస్తూ ఇసుకను అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతుంది. ఉచిత ఇసుక మాటున ట్రాక్టర్లతో పెద్దఎత్తున ఇసుక అక్రమ రవాణాకు ఇసుక మాఫియా కొనసాగిస్తోంది. కళ్లెదుటే అక్రమ ఇసుక రవాణా సాగిపోతున్నా పట్టించుకునే పరిస్థితి కన్పించడం లేదు.



## ఇసుక అక్రమ రవాణా ఆపేదెవరు..?

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు పట్టించుకోకపోవడంతో ఇసుక అక్రమ దందా సాగడంతో ఈ అక్రమ దందాను ఆపేది ఎవరు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక మాఫియా పట్టపగలే అక్రమ ఇసుక రవాణా సాగిస్తున్నా ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం అధికారుల చేతి వాటంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అక్రమ దందా పై స్థానికులు పలుమార్లు పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం పై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదేంటి అని ప్రశ్నించిన స్థానికులకు అధికారులు ఇచ్చే సమాధానం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు మాకు అధికారం లేదంటూ మీరు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు చేయాలంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు. కానీ ఆ రెండు శాఖల అధికారులు సైతం స్పందించని తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించి స్వర్ణముఖి ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టి, స్వర్ణముఖి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.మండలంలోని ప్రాంతాల్లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ముద్ద -చర్మవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని, పరికిదోన పంచాయతీ చినకాంపల్లి నందు పశువులకు "ముద్ద చర్మవ్యాధి" సోకకుండా నివారకి 'టీకాలు వేశారు. చౌడేపల్లి మండలంనకు " 1200" డోసులు టీకాలును పశు సంవర్ధకశాఖ ముద్ద చర్మవ్యాధి టీకాలును పశువులకు వెనూలని లక్ష్యంగా ఉందని పవన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ చర్మంపై చిన్న చిన్న గడ్డలు ఏర్పడతాయన్నారు. పశువులకు అధిక జ్వరం ఉండుట, కళ్ళ నుండి నీరు కారుతూవుంటుందన్నారు. చర్మం క్రింద వుండే శోషరస కణుపులవాపు ఆకలి మందగించడం వంటివి సంభవిస్తాయన్నారు. పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. కావున పాడి పశువులకు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా పాడిపై తూలన ముద్ద చర్మవ్యాధి నిరోధక టీకాలును సమీప పశువైద్యకేంద్రాల్లో గ్రామీణ పశు వైద్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలలోని సిబ్బంది ద్వారా ఈ ఆవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఆనూష మౌనిక రామక్రిష్టా పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవాలి

### –వ్యవసాయ అధికారి హేమలత



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకొని పంటలకు ఎరువులు వేయాలని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. మండలంలోని లింగాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం స్థానిక సర్పంచ్ రుద్రమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవాలని భూసార పరీక్షననుసరించి ఎరువులు వేయాలని రైతులకు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ జాబితా ప్రతి రైతు చూసుకుని పేరు లేని ఎడల రైతు సేవ కేంద్రం సిబ్బంది కి తెలియచేసి గ్రీవెన్స్ పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం ఇన్చార్జ్ రెహమాన్, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### – సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**నాయుడుపేట, మేజర్ న్యూస్**

సభ్య సమాజం తలదించుకునేలా మహిళా ఎమ్మెల్యేపై వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న ప్రసన్నకుమార్ రెడ్డి అసభ్యకరంగా మాట్లాడడం తగదని, వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అసభ్యకరంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ డిమాండ్ చేశారు. నాయుడుపేటలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ వైసీపీ నాయకులకు మహిళలంటే గౌరవం లేదన్నారు. ఆడవాళ్లను కించపరుస్తూ మాట్లాడుతున్న తీరుపై న్యాయస్థానాలు సైతం మొటిక్కాయలు వేస్తున్నాయన్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంత జరుగుతున్న స్పందించక పోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలను కించపరిచినా, రౌడీయిజం చేసినా వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారన్నారు.



## నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

### -మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

వేమిరెడ్డి దంపతులపై నీచమైన వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ లు చెప్పాలని లేకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారుమాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం . ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లా డుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యక్తిగత విషయాలను బహిరంగా మాట్లాడి అవహేళన చేయడం సరికాద న్నారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తల్లిని, చెల్లిని గౌరవించలేరని అలాంటి వారు రాష్ట్రంలోని మహిళలను ఎలా గౌరవిస్తారన్నారు. వైసీపీ దౌర్జన్యాలను సహించలేక 151 సీట్ల నుంచి 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. 2029 ఎన్నికల్లో సింగిల్ డిజిట్లకే పరిమితం కానున్నారన్నా రు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆటవిక పరిపాలన కొనసాగించారన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేను తీవ్రమైన అవమానకరమైన మాటలతో దూషించాం న్నారు. రాష్ట్రంలోని మహిళలంతా ఛీకొట్టు కొనేలా వైసిపి నేతలు వ్యవహరిస్తున్నారని, ఇలాగే ప్రవర్తిస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన హెచ్చరిం చారు. ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్న వారిపై ఆ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్, పసల గంగాప్రసాద్, సంచికృష్ణయ్య, ఓజిలి మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్‌కుమార్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్రారెడ్డి, చక్రపాణి, సుజాతమ్మ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### – సీఐటీయు నాయకులు ముకుందా

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీటీయు నాయకులు ముకుందా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం నాయుడుపేటలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు నాయకులు ముకుంద మాట్లాడుతూ జీఓ 36 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. కేటగిరిల నిర్ణయంలో తప్పులు సరిదిద్దాలన్నారు. సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలన్నారు.



# 100 రోజుల్లో హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు నీరు

**రాయలసీమను పచ్చగా చేయాలన్న సంకల్పంతోనే గండి కోట నుండి కుప్పానికి నీరు**

**2019- 24 వరకూ వైసీపీ హంద్రీనీవా పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు**

**సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్. మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకువస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వంద రోజుల్లో హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పంకు సాగు నీరు రాబోతుందని ప్రభుత్వ విప్,కడ పొలిటికల్ చైర్మన్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపిఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నంలు పేర్కొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 12 ఏళ్ల తర్వాత 40 టీఎంసీల నీరు హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా తరలిరావడంతో కరవు నేల పులకరిస్తోందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి అన్నారు.

**మొత్తం రాయలసీమను పచ్చగా చేయాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పం:-** రాయలసీమను పచ్చగా చేయాలన్న సంకల్పంతోనే టీడీపీ పని చేసిందని,సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీ నీవాకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుడితే...నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుల కు అధిక నిధులు కేటాయించి పనులు పూర్తి చేశారు అని తెలిపారు.కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచేలా హంద్రీ నీవా ప్రాజెక్టులో ఫేజ్- 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు.కాలువ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరిగింది.ఈ విస్తరణతో అదనంగా 1,600 క్యూసెక్కుల నీటిని తరలించే సామర్థ్యం సిద్ధమైందన్నారు.నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగిందన్నారు. 2014 -2019 మధ్య కాలంలో రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులకు రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే... అందులో హంద్రీ నీవాకు రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు.కాలువను వెడల్పు చేసే పనులు ఏప్రిల్ 2017లో చేపట్టి, గొల్లపల్లి రిజర్వాయర్, మడకశిర బ్రాంచ్ కాలువ పనులు 2016-17లో పూర్తి చేశారు.ప్రతి సంవత్సరం సుమారు 3 నుంచి 3.36 లక్షలకు పైగా కార్లు నేడు ఉత్పత్తి అవుతున్నా యంటే హంద్రీనీవా ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ నుంచే నీరివ్వడం వల్లే జరిగిందన్నారు. అలాగే కియా పరిశ్రమ అనంత పురం జిల్లాకు రావడం వల్ల చుట్టుపక్కల 100 కి.మీ. మెర భూముల ధరలు 10 రెట్లు పెరిగా యి. ఇదంతా చంద్రబాబు హంద్రీ నీవాకు నీరు ఇవ్వడం వల్లే సాధ్యం అయిందన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో హంద్రీనీవాపై నిర్లక్ష్యం

ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి రాయలసీమను ఏడారిగా మార్చేశారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. కరువు తాండవించి ఊర్లకు ఊర్లే ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిపోతూ.. ఉంటే రాయలసీమలో అత్యధిక సీట్లు సాధించిన వైసీపీ... సీను రైతుల కన్నీళ్లు తూడ్చలేకపోయిందన్నారు.2019 నుంచి 24 వరకూ వైసీపీ ప్రభుత్వం హంద్రీనీవా పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు.జగన్ రెడ్డి 5ఏళ్ల పాలనలో రూ.515.78 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు.

**రాయలసీను బిడ్డని అని చెప్పుకునే జగన్ రెడ్డి సీమనే మోసం చేశాడు:-** ఐదేళ్ల బడ్జెట్ లో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే రాయలసీమకి ఖర్చు చేశాడనీ.. రాయలసీను బిడ్డని అని చెప్పుకునే జగన్ రెడ్డి సీమనే మోసం చేశాడని రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో ప్రజలను భ్రమకు గురిచేసి డ్రామాలు ఆడారు అన్నారు. కేంద్రం ఆ ప్రాజెక్ట్‌ను రద్దు చేసిందని రాయలసీమలో రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో రూ.2,144,50 కోట్ల దోపిడికి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి తెరతీశారన్నారు.నీటి ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడమే లక్ష్యంగా మాత్రమే జగన్ రెడ్డి పాలన సాగిందన్నారు.

**సమయం చెప్పి మరీ చేసి చూపించారు సీఎం చంద్రబాబు...** 2025 ఏప్రిల్‌లో హంద్రీనీవా విస్తరణ పనులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రారంభించి... రూ.3,890 కోట్లు ఖర్చు చేసి కేవలం వంద రోజుల్లో పూర్తి చేయించారన్నారు.చెప్పిన సమయానికి పనులు పూర్తి చేయించి నేడు మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేయనున్నారని తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇది రాయలసీమ రైతులకు నిజమైన పండుగ రోజు చంద్రబాబు ప్రభుత్వం చొరవతోనే వేగంగా రాయలసీమకు జలసిరులు వచ్చాయి అని తెలిపారు.హంద్రీనీవాతో రాయలసీమ నాగులు జిల్లాలకు 6 లక్షల ఎకరాలకు సాగు, 33 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం లభించనుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కుప్పం విస్తరణ కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, కుప్పం మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ నాయకులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న వెబ్ ఆప్షన్ల ప్రక్రియ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ఏపీఈఏపీ సెట్-2025కు సంబంధించి ఇంజనీరింగ్ వెన్‌ఆప్షన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగియనుంది. ఈనెల 13 నుంచి ప్రారంభమై కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఇప్పటికే జిల్లాలో సుమారు 19వేల మందికిపైగా వెన్‌ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేశారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు మరొక్క రోజు మాత్రమే అవకాశం ఉండటంతో విద్యార్థులు అప్రమత్తం కావాలని అధికారులు సూచిస్తున్నారు. ఈనెల 19వ తేదీన ఒక రోజు మాత్రమే వెబ్ ఆప్షన్ల మార్పుకు అవకాశం ఉండనుంది. 22వతేదీన సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి కానుంది. అలాగే ఐసెట్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఈనెల 21వ తేదీవరకు ఆప్షన్ల ఎంపికకు అవకాశం ఇచ్చిన అధికారులు, 22న వెన్‌ఆప్షన్ల మార్పు, 25న సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు.

# జీతాల కోసం ఎదురుచూస్తున్న మెటర్నలీ అసిస్టెంట్లు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెటర్నరీ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుండి జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని బుధవారం వారు వాపోయారు రెగ్యులర్ కాంట్రాక్ట్ కింద జాయిన్ అయినామని జిల్లాలో రెండు పోస్టులు ఉన్నాయని ఒకటి పుంగనూరు రెండు నగరిలో పనిచేస్తున్నామన్నారు.